ప్రజాశక్తి
ఆదివారం 29 జనవరి 2023 5 అనంతపురం

ఏకసభ్య కమిషన్ ఛైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

పిల్లల మదిని(ప)ండుగ

నృత్యాలు... నాటికలు, పాటలు..పద్యాలు, సంగీతం..సాహిత్యం, వార్తా రచన...వక్తృత్వం... ఇలా ఒకటేమిటి చిన్నారుల 'అనంత' ప్రదర్శనలతో బాలోత్సవం కనువిందు చేసింది. పిల్లల మోములో ఆనందం, తల్లిదండ్రుల కళ్లల్లో చెప్పలేనంత సంతోషంతో ఆ ప్రాంతం కళకళలాడింది. శనివారం రెండవ రోజు రెట్టించిన ఉత్సాహంతో చిన్నారులు అనంత బాలోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. పట్టపగ్గాల్లేనంత సంతోషంతో సందడి చేశారు. ఒక్క అవకాశం ఇస్తే తమ సత్తా ఏమిటో చూపిస్తామంటూ బాలోత్సవవేదిక ఎక్కేందుకు తహతహలాడారు. ఇసుమంతైనా ఉత్సాహం తగ్గకుండా ఒకరిని మించి మరొకరు ప్రత్యేకత చాటుకుంటూ, చూసిన వారంతా మెచ్చుకునేలా ప్రదర్శనలు చేశారు. ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న బాలోత్సవం పిల్లల మదినిండుగా పండుగను తెచ్చిపెట్టింది.

- 2వ రోజూ భలేభలేగా బాలోత్సవాలు
- అదే ఉత్సాహం... అంతే ఉల్లాసం
- ఉత్తేజభరితంగా పాల్గొన్న చిన్నారులు
- పిల్లలకు పట్టపగ్గాల్లేనంత ఆనందం
- ఆహుతులు కట్టిపడేసేలా ప్రదర్శనలు
- బాలోత్సవం నిర్వహణపై సర్వత్రా హర్షాతిరేకాలు

ప్రదర్శనను సెల్‌ఫోన్‌లో బంధిస్తూ..

వేషధారణలో చిన్నారులు

బహుమతులు అందిస్తున్న చామలూరు హరిత

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

బాలోత్సవాలు 2వ రోజు ఉత్తేజితపూరిత వాతావరణంలో కొనసాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు అలుపూసొలుపు లేకుండా పోటాపోటీగా ప్రదర్శనలు చేశారు. అకడమిక్, కల్చరల్ పోటీల్లో 1200 మంది చిన్నారులు పాల్గొని వారి తెలితేటలతో అందరినీ ఆకట్టుకున్నారు. కల్చరల్ పోటీల్లో తమ ప్రదర్శనలతో అందరినీ ఆకర్శించారు. నృత్య ప్రదర్శనలు అందరినీ ఉర్రుతలూగించాయి. నాటక ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేసే విధంగా పిల్లలు పోటీపడి ప్రదర్శించారు. జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలు, లఘు నాటికలు క్లాసికల్ డాన్స్, ఏకపాత్రాభినయం, రైమ్స్ అలాపనలు తెలుగు, ఇంగ్లీషు, షార్టు ఫిల్మ్ విశ్లేషణలు జరిగాయి. ఇక అకడమిక్‌లో వార్త రచన, మ్యాప్, వకృత్వ పోటీలు, క్విజ్ తదితర విభాగాల్లో జరిగిన పోటీల్లో విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొని ప్రతిభను చాటిచెప్పారు. ఉత్సహభరిత వాతావరణంలో జరుగుతున్న ఈ పోటీలను తిలకించేందుకు నగరవాసులే కాక జిల్లా నలుమూలల నుంచి అనేక మంది ఆర్ట్స్ కళాశాల మైదానంకు విచ్చేసి ఆసక్తిగా తిలకించారు. బాలోత్సవాల ప్రదర్శన, నిర్వహణ చాలా బాగుంది అంటూ అక్కడికొచ్చిన వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సృజనాత్మక ఆవిష్కృత వేదిక బాలోత్సవం

రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ చామలూరు హరిత, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూకోఠారి

పిల్లల్లో దాగున్న సృజనాత్మకతను ఆవిష్కృతం చేసే చక్కటి వేదికగా అనంత బాలోత్సవం నిలిచిందని రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ చామలూరు హరిత పేర్కొన్నారు. అనంత బాలోత్సవం రెండవ రోజు పోటీల్లో 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. అనంత బాలోత్సవ కమిటీ సభ్యులు కె.నాగేంద్ర ఆహ్వానితులుగా వ్యవహరించగా జిల్లా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ చామలూరు హరిత, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బు కోఠారి, ప్రముఖ నాట్యాచారిణి సంధ్యామూర్తి, డాక్టర్ టిసిఎస్.సుమన్‌కుమార్, రచయితలు రాధేయ, మధురశ్రీ, కంబదూరి షేక్‌నబీరసూల్, ఎఆర్.రమణ, పట్నం శివప్రసాద్, రియాజుద్దీన్, ఎస్టీయు రామన్న, ఎపిటిఎఫ్ ప్రభాకర్, పట్నం ఉమామహేష్, చిలకలూరి దీవెన, అంకె శ్రీనివాసులు, నానీల నాగేంద్ర, ప్రజ్ఞాసురేష్, అనంత బాలోత్సవ కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి సావిత్రి, కోశాధికారి జిలాన్, కోటేశ్వరప్ప, రమణయ్య, లింగమయ్య, నాగేంద్ర, గోవిందరాజులు, సరళ, దేవేంద్రమ్మ, పరమేష్, నరసింహారెడ్డి, గిరి, హసీనా, చంద్రిక, లక్ష్మి, శివమ్మ హాజరై బహుమతులు ప్రధానం చేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అతిథుల చేత బహుమతులను అందించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్నగౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. మంచి పౌరులను తీర్చిదిద్దితే మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చు సామాజిక స్పృహను పెంపొందించి పిల్లల్లో దాగున్న కళలను ఆవిష్కృతం చేసేందుకు కృషి చేసిన అనంత బాలోత్సవ కమిటీని అభినందిస్తూ జిల్లా పెన్షనర్స్ సంఘం తరుపున రూ.10 వేలు, తన వ్యక్తిగతంగా రూ.5 వేలు నగదు అందజేశారు. బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బుకోఠారి మాట్లాడుతూ పిల్లల ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ నిర్వాహకులను అభినందించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఇలాంటి బాలోత్సవాలు పిల్లలకు ఎంతో అవసరం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించాలంటే ఎంతో శ్రమ, ఖర్చులతో కూడుకున్న అంశం అన్నారు. పిల్లల్లో చూస్తున్న ఉత్సాహం, ఆనందం చూస్తుంటే రాబోయే ఏడాది మరింత పెద్ద ఎత్తున నిర్వహించే స్పూర్తిని కలుగుతోందన్నారు.

బహుమతులు అందజేస్తున్న బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి

వినతులు, అభ్యంతరాలను

స్వీకరించిన ఏకసభ్య కమిషన్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ఐ.ఆనంద్ శామ్యూల్ కుమార్ నేతత్వంలో ఏకసభ్య కమిషన్ బృందం సంబంధిత వర్గాల ప్రజలతో అధ్యయన సమావేశాన్ని శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించింది. ఎంపీ తలారి రంగయ్యతో కలిసి సంబంధిత వర్గాల అభిప్రాయాలు, ప్రతిపాదనలను స్వీకరించారు. బోయ, వాల్మీకి సంఘాల నేతలు, గిరిజన సంఘాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరై వారి అభిప్రాయాలు తెలియజేశారు. బీసీ(ఏ) జాబితాలో ఉండటం వల్ల సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబదుతున్నామని బోయలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కమిషన్ ఏర్పాటుపై బోయ, వాల్మీకి సంఘాల నేతలు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. బోయలను ఎస్టీ సామాజిక వర్గంలో చేర్చాలని వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సాధికార మరియు సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నాదొరతో పాటు సంబంధిత వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

మాయలు చేయడం..దత్తత మాటలు మాకు రావు..

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

'గత ప్రజాప్రతినిధుల మాదిరిగా మేం మాయమాటలు చెప్పేవాళ్లం కాదు. దత్తత తీసుకుంటామని చెప్పేవాళ్లమూ కాదు. చేయగలిగితేనే చెబుతాం.. చెప్పాక తప్పకుండా చేస్తాం.. రాజీవ్‌కాలనీలో ఎన్నికల ముందు మేం వస్తే బ్రిడ్జి లేక పడుతున్న అవస్థలు మా దృష్టికి తెచ్చారు. ఒక్క అవకాశం ఇస్తే సమస్య పరిష్కరిస్తామని చెప్పాం. చెప్పిన విధంగానే ఈ రోజు జగనన్న వారధి (రాజీవ్ కాలనీ బ్రిడ్జి) పూర్తి చేశాం'.. అని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాజీవ్ కాలనీలో రూ.3.36 కోట్లతో నిర్మించిన బ్రిడ్జితో పాటు రూ.2.35 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచి ఆశాబీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అప్పట్లో బ్రిడ్జి దిష్టిబొమ్మలా మాత్రమే దర్శనం ఇచ్చేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రూ.3.36 కోట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో బ్రిడ్జిని పూర్తి చేశామన్నారు. ఇప్పటికే అనంతపురం నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీల్లో రూ.80 కోట్లతో పనులు చేపట్టామన్నారు. నగరంలో రూ.1100 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు చంద్రకుమార్, ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీటీసీ సంధ్య, వైసీపీ అనంతపురం నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వక్ఫ్‌బోర్డు అనంతపురం జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనిముట్లు అందించటానికి చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

పారిశుధ్య కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందజేసేందుకు సత్వర చర్యలు చేపట్టాలని కమిషనర్ భాగ్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. శనివారం కౌన్సిల్ హాల్లో హెల్త్ ఆఫీసరు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీరు, వార్డు శానిటేషన్ కార్యదర్శులతో కమిషనర్ భాగ్యలక్ష్మి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఇపిఎఫ్, ఈఎస్ఐ వివరాలు 2010 నుండి 2023 సంవత్సరం వరకు అప్లోడ్ చేయించుట, వాటిని వినియోగించుకునే విధానాలను ప్రతి పారిశుధ్య కార్మికునికి వివరించాలని అధికారులను ఆదేశించారు. పనిముట్లు అందచేయుటలో ఎలాంటి అలసత్వం వహించరాదని అన్నారు. యుద్ధప్రాతిపధికన పరికరాలను, యూనిఫామ్, ఇతర కన్సర్వేటివ్ ఆర్టికల్స్ వెంటనే సమకూర్చాలన్నారు. నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ 120 మైక్రోన్లు కన్నా తక్కువ మందం గల కవర్ల నియంత్రణపై చర్యలు, క్లాప్ యూసర్ ఛార్జీలు, ట్రేడ్ లైసెన్సుల కలెక్షన్లు నిర్ణీత సమయములో పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, ప్రజారోగ్యాధికారి గంగాధర్‌రెడ్డి, డీఈ రాంప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్సులు పాల్గొన్నారు.

నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి -అనంతపురం

స్థానిక రుద్రంపేట బైపాస్ నందు ఉన్న బాలాజీ ఫార్మసీ కళాశాలలో నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఫార్మసీ, ఫార్మ డి కోర్సులలో చేరిన విద్యార్థులకు కళాశాల గురించి పలు అంశాలను వివరించారు. ముఖ్య అతిథిగా జెఎన్‌టియుఎ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ దిలీప్‌కుమార్ బెహ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో ఫార్మసిస్ట్ లు దేవుళ్లతో సమానమన్నారు. రోగుల ప్రాణాలు కాపాడడంలో ఫార్మసిస్టుల పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. ఔషధ తయారీలో ఫార్మసిస్టుల కృషి ఎనలేనిదన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు, సమాజం పట్ల అంకితభావం కలిగివుండాలని సూచించారు. కళాశాల ఛైర్మన్ పల్లె వెంకటక్రిష్ణ కిశోర్ మాట్లాడుతూ కళాశాలలో కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులను సమాజ సేవకులుగా మలిచే విధంగా ఉపాధ్యాయులు శ్రమిస్తారని తెలిపారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్, ప్రొఫెసర్ గీతావాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి

ప్రజాశక్తి-శింగనమల

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. శనివారం సోదనపల్లి గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లోని సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. గర్భిణులు ఆకుకూరలు, ముఖ్యంగా మునగాకు తినడం వల్ల పుట్టబోయే బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లల ఎత్తు, బరువు కచ్చితంగా నమోదుచేసి నెల నెలా వారి గ్రోత్ గుర్తించాలన్నారు. అంగన్‌వాడీలు విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రత్నమ్మ, సరస్వతి, ఆయాలు రామాంజనమ్మ, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

త్వరలో మహిళా సహకార డెయిరీ ప్రారంభం

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

రాప్తాడు నియోజకవర్గంలోని 10 వేల మంది మహిళా పాడి రైతులకు ఉపాధి కల్పించాలనే కల నెరవేరబోతోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆలమూరు జనగన్న కాలనీ సమీపంలోని తోపుదుర్తి మహిళా సహకార డెయిరీలో సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..10 వేల మందికి ఉపాధి కల్పించే తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ కోసం రాప్తాడు సమీపంలో జాతీయ రహదారి పక్కన భూమిని అడిగితే ఎమ్మెల్యే కాజేసేందుకేనని కొందరు మాట్లాడారన్నారు. సహకార డెయిరీలో సభ్యత్వం కోసం చెల్లించిన డబ్బు ఆయా గ్రామ సంఘాల ఖాతాల్లో ఉన్నా.. వాడుకుని రియలెస్టేట్ వ్యాపారం చేశాడంటూ మాజీ మంత్రి పరిటాల సునీత, ఆమె కొడుకు తప్పుడు ప్రచారం చేశారన్నారు. ఆలమూరు గ్రామంలోని జగన్న లేఅవుట్ సమీపంలో డెయిరీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందుకుగాను ఇప్పటిదాకా రూ.17 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా నియోజకవర్గంలో అక్కచెల్లెమ్మల జీవితాలు బాగుండాలనే ఉద్దేశంతో డెయిరీ ఏర్పాటు విషయంలో వెనక్కు తగ్గలేదన్నారు. రాష్ట్రంలో సహకార డెయిరీ వ్యవస్థకు మళ్లీ జీవం పోసేలా రాప్తాడు నియోజకవర్గంలో తోపుదుర్తి సహకార డెయిరీకి శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో డెయిరీలు విస్తరిస్తాయన్నారు. జిల్లాలో పాడిపై ఆధారపడి జీవిస్తున్న మహిళా రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సహకార డెయిరీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే డెయిరీ ప్రారంభమవుతుందన్నారు. తోపుదుర్తి సహకార డెయిరీ ఛైర్మన్ తోపుదుర్తి నయనతారెడ్డి మాట్లాడుతూ.. సహకార డెయిరీ ఏర్పాటు విషయంలో నాలుగేళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. త్వరలోనే డెయిరీ ప్రారంభం కానుందన్నారు. పాలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు పాడి రైతులందరూ బాగుపడాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సహకార డెయిరీకి శ్రీకారం చుట్టారన్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలన్న సంకల్పంతో డెయిరీని ప్రారంభిస్తున్నారని తెలిపారు. డిఆర్‌డిఎ పీడీ నరసింహారెడ్డి మాట్లాడుతూ సహకార డెయిరీ ఏర్పాటుతో మహిళా రైతులు లాభాలబాటలో పయనిస్తారన్నారు. కరోనా మహమ్మారి కారణంగా తోపుదుర్తి సహకార డెయిరీ నిర్మాణం కాస్త ఆలస్యమైందని తెలిపారు. ఇప్పటిదాకా 95 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. జిల్లాలో అతి పెద్ద డెయిరీ ఇదే అని చెప్పారు. ఎమ్మెల్యే దూరదృష్టితో ఆలోచించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మహిళల ఉపాధి కోసం డెయిరీ ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు.

మాట్లాడుతున్న నయనతారెడ్డి

తాగునీటి ట్యాంకులు ప్రారంభం

బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ, బేడ బుడగ జంగాల కాలనీల్లో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తనయుడు ఆలూరు విరాట్ చేతుల మీదుగా తాగునీటి ట్యాంకులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచి పార్వతి, ఎమ్మెల్యే పద్మావతి తల్లి నిర్మలాదేవి పాల్గొన్నారు. అడిగిన వెంటనే తాగునీటి సమ్యలను పరిష్కరించిన నిర్మలాదేవిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ నాగరత్నమ్మ, ఎంపిటిసి కాలవ వెంకటలక్ష్మి, బుల్లె నారాయణస్వామి, పూల నారాయణస్వామి, పూల రంగనాథ్, గాంధీనగర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగం

నార్పల : హెచ్.సోదనపల్లి గ్రామంలో రైతు ఆర్ శ్రీనివాసులుకు చెందిన పొలం మండల వ్యవసాయ అధికారి ముస్తఫా పర్యవేక్షణలో శనగ పంట కోత ప్రయోగం శనివారం నిర్వహించారు. నిర్దేశిత ప్రాంతంలో రెండు కేజీల 800 గ్రాములు దిగుబడి వచ్చింది. ఎకరాకు 448 కేజీల దిగుబడి నమోదు అయింది. రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ జిల్లా కోఆర్డినేటర్ ఇస్మాయిల్, నార్పల, గార్లదిన్నె మండల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ప్రకటన

శ్రీ సర్ థామస్ మన్రో సత్రం, గుత్తి పట్టణం మరియు మండలమునకు సంబంధించిన షెడ్లను 08-02-2023వ తేదీన బుధవారం ఉదయం 11-00 గంటలకు సదరు సత్రం నందు బహిరంగ కౌలు వేలం నిర్వహించబడును. కావున ఆసక్తికలవారు వేలం నందు రూ.10,000/- డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును.

ఇట్లు, సం/- కార్యనిర్వహణాధికారి
గ్రూపు దేవాలయములు, గుత్తి.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE: ANANTAPURAMU.
CMA.No.14/2022

Between:-
M/s. Kapil Chit Funds Pvt. Ltd., Anantapuramu, Rept. by its Legal Officer **.... Appellant**
And
K.Moqthiyar Hussain & Others **.... Respondents**
NOTICE TO RESPONDENTS 3,4 5 &6
R3. A.Jaffer Mohiddin, S/o. A.Basha, A/a.58 Years, Muslim, W/as.Attender, R/at. H.No. 28-557, Near Power, Old Town, Anantapuramu (P&Dt).
R4. K.Anwar Bhanu, W/o. K. jaffer Hussain, A/a.67 Years, Muslim, Retd.Emp. R/at H.No. 28-597, Bangalore Road, Anantapuramu (P&Dt).
R5. J.Mahaboob Basha, S/o. J.Fakruddin, A/a. 58 Years, Muslim, W/as.Linemen, R/at. H.No. 4-600-B-11, Janashakhi Nagar. Anantapuramu (P&Dt).
R6. S.Rahamyhulla Khan, S/o. S.Nabi Khan, A/a.66 Years, Muslim, Retd. Emp. R/at, H.No. 22/414, Chennakesava Nagar, Anantapuramu (P&Dt).

WHEREAS the Appellant Chit Fund Company, in the above case has instituted the above case for recovery of money and the Appellant company has filed Appeal and the same is posted for your appearance in the said Court on the 14-02-2023 by 10:30 A.M. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Ex party.

// By the Order of the Court //
(D.Narayana Swamy)
Advocate for the Appellant
Anantapuramu.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 71 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Tirupati-2
Rep., by its Legal Officer **..Disputant**
And:
S. Dublanaik & others **..Opponents**
SUMMONS TO OPPONENTS NO.1 and 4
To
1. S. Dublanaik, S/o S. Konenaik, Working as S.G Teacher, MPUP School, Kodipalli, Lepakshi Mandal, Anathapur District, Residing at D.No.5-1-4-13/4C, DR Colony, Hindupur, Ananthapur District
4. E. Sivanna, S/o Late E. Madileti, Working as S.G Teacher, MPUP School, Bemaketepalli, Chilamathur Mandal, Anathapur District, Residing at D.No. 5-3-133, DR Colony, Hindupur, Ananthapur District.

Sir,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB.,
ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 36 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer **..Disputant**
And:
S. Bharathi & others **..Opponents**
SUMMONS TO OPPONENTS NO. 3 and 4
To
3. G. Gangadhar, S/o G. Venkataramudu, Working as SG Teacher, MPP School, Pullakuntapalli Village, Thankal Mandal, Ananthapur District, Residing at D.No. 2-132, Yellanur Road, Tadipatri, Ananthapur District.
4. T. Pullaiah, S/o Late T. Ramananna, Working as SG Teacher, MPP School, Palemvandlapalli, Thankal Mandal, Anathapur District.

Sir/ Madam,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB.,
ADVOCATE ; TIRUPATI

ఆదరణ చూసి ఓర్వలేకనే వైసిపి విమర్శలు

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

మీడియాతో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువ గళం పాదయాత్రకు తొలి రోజున విజయవంతం కావడం, వేలాదిమంది సంఘీభావం తెలపడం, ఆయన వెంట నడవడం వైసిపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, కాలవ శ్రీనివాసులు విమర్శించారు. శనివారం సాయంత్రం రాయదుర్గంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాలవ మాట్లాడారు. శుక్రవారం నుండి రాష్ట్ర మంత్రులు, మాజీ మంత్రులు, వైసిపి నేతలు కట్టగట్టి లోకేష్‌పై విషం చిమ్ముతున్నారన్నారు. గతంలో ప్రతిపక్ష నేత పాదయాత్ర చేయాలని తాము అనుకున్నాం అన్నారు. విమర్శలు సహజం అన్నారు. అయితే వైసిపికి చెందిన మంత్రులు చవకబారు విమర్శలు చేయడం పట్ల ప్రజల్లో అసహ్య భావన కలుగుతోందన్నారు. ఐపాక్ సర్వేతో వైసిపి గ్రాఫ్ పడిపోయిందన్నారు. వైసిపికి 30కి మించి స్థానాలు వచ్చే పరిస్థితిలేదని తేల్చి చెప్పిందన్నారు. మంత్రులు 25 మందిలో ఐదుగురు మాత్రమే గెలిచే అవకాశం ఉందని, మాజీ మంత్రుల్లో ఇద్దరు మాత్రమే గెలుస్తారని నివేదికలు వచ్చాయన్నారు. వాస్తవాలు కఠినంగా ఉన్నా ఫలితాలు వాటిని ప్రతిఫలిస్తాయన్నారు. వాటిని జీర్ణించుకోలేక వైసిపి దిగజారుడు విమర్శలకు తెగబడుతోందన్నారు. లోకేష్ ఐటి శాఖ మంత్రిగా గతంలో పనిచేశారని, పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువచ్చారని తెలిపారు. మూడున్నర లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఆయన ప్రాతినిధ్యం వహించిన పంచాయతీరాజ్ శాఖకు 160 అవార్డులు రావడం ఆయన పనితీరుకు నిదర్శనం అన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఒక్క అవార్డు అయినా వచ్చిందా, మంత్రులు ఏనాడైనా తమ శాఖ పనితీరు పట్ల అంతర్గత సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. అనవసర విమర్శలు చేయడం సభ్యత సంస్కారం కాదన్నారు. జగన్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అమలు చేయలేదన్నారు. బీసీ సంక్షేమం లేదని, కార్పొరేషన్లకు నిధులు లేవన్నారు. బిసి భవన్‌ను బెల్ట్ షాపులకు ఇచ్చారని ఎద్దేవా చేశారు. రాష్ట్రం ఎక్కడికి పోతోందని బాధితులు, ప్రజలు లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు తెచ్చారా, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారా అని ప్రశ్నించారు. ఉన్న అమరావతిని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. లోకేష్ బాబు చేస్తున్న యువగళాన్ని విమర్శించడం కంఠసోష తప్ప మరేదీ కాదన్నారు. రాష్ట్రంలో వచ్చేది టిడిపి ప్రభుత్వమని, ముఖ్యమంత్రి చంద్రబాబు కావడం ఖాయం అన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు, దళితులు, మైనార్టీలు మెచ్చే ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

నేరాలు ఘోరాలు

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తాడిపత్రి రూరల్ మండల పరిధిలోని పుట్లూరు రోడ్డు రైల్వే ట్రాక్‌పై శనివారం చోటుచేసుకుంది. ఘటనా స్థలాన్ని రైల్వే పోలీసులు పరిశీలించారు. మృతుడు పట్టణంలోని శ్రీనివాసపురంకు చెందిన ఖమ్మం ప్రవీణ్ (24)గా గుర్తించారు. ప్రవీణ్ తన సెల్‌ఫోన్‌ను తాకట్టుపెట్టి తిరుగుతుండడంతో కుటుంబ సభ్యులు మందలించారు. మనస్థాపంతో ప్రవీణ్ మద్యం సేవించి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గడ్డిమందు తాగి వ్యక్తి..

ప్రజాశక్తి-బొమ్మనహాల్

అనారోగ్యంతో విరక్తిచెంది ఓ వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బొమ్మనహాల్ మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యుల వివరాల మేరకు..బొమ్మనహాల్ మండల కేంద్రానికి చెందిన వీరశివలింగాయత్ జనం గౌడ్ (30) పక్షవాతంతో బాధపడుతున్నాడు. దీనికి తోడు ఆయనకు ఒక కిడ్నీ దెబ్బతినింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగాలేకపోవడంతో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడేవాడు. తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన శుక్రవారం రాత్రి గడ్డి మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు చికిత్స కోసం బళ్లారిలోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో జనం గౌడ్ శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుని భార్య హేమావతి ఫిర్యాదు మేరకు బొమ్మనహాల్ ఎస్ఐ శివ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రోన్ ప్లే ద్వారా భూ రీసర్వే ప్రారంభం

డ్రోన్‌తో రీ సర్వే చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుత్తి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు డ్రోన్ ప్లే ద్వారా భూ రీసర్వే కార్యక్రమాన్ని శనివారం లాంఛనంగా ప్రారంభించారు. రెండో విడతలో భాగంగా గుత్తి మున్సిపాలిటీలోని వార్డు సచివాలయాల పరిధిలో డ్రోన్ ప్లే ద్వారా భూ రీసర్వే చేపట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ డి.వన్నూరుబి, కమిషనర్ శరత్‌చంద్ర, తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా లు ముందుగా డ్రోన్ ప్లే పనితీరును పరీక్షించారు. అనంతరం వివిధ వార్డుల్లో డ్రోన్ ప్లేతో రీసర్వేను నిర్వహించారు. భూ రీ సర్వేకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో టిపిఎస్ అబ్దుల్ సత్తార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సందీప్, వైసీపీ పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా, నాయకులు బేడల వెంకటరాముడు, రమేష్‌రెడ్డి, రంగస్వామి, సునీల్, కౌన్సిలర్లు ఫారుక్, రమణ, నరేష్, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

గుంతకల్లు : పట్టణంలో భూ రీసర్వేలో భాగంగా శనివారం ప్రభుత్వం నియమించిన ఏరోడైన్ కంపెనీ టీమ్ బృందం డ్రోన్ సర్వేకు ముందు పట్టణంలో గ్రౌండ్ కంట్రోల్ పాయింట్స్ మార్కింగ్ చేపట్టినట్లు అసిస్టెంట్ సిటీ ప్లానర్ కెఎండి.ఇస్హాక్ విలేకరులకు తెలిపారు. ఈ భూ రీసర్వే గ్రౌండ్ కంట్రోల్ పాయింట్స్‌ను ముందుగా కొనకండ్ల రోడ్డు ఎంబిఎ కళాశాల వద్ద సర్వే బృందం ఏర్పాటు చేసిందన్నారు. మూడు రోజుల్లో దాదాపు 170 పాయింట్లు పట్టణంలో మార్కు చేస్తామన్నారు. అనంతరం డ్రోన్ల ద్వారా సమగ్రంగా భూ రీసర్వే నిర్వహిస్తారన్నారు. ఈ సర్వేను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పర్యవేక్షణ చేసినట్లు ఎసిపి తెలిపారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి తదితరులు

ప్రజాశక్తి-శింగనమల, పుట్లూరు

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.30.90 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్యం పట్ల జగనన్న తపిస్తూ ఉంటారని అన్నారు. ఆరోగ్యశ్రీ కింద పేదలకు వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. అంతకుమించి ఖర్చు అయితే సిఎం రిలీఫ్ ఫండ్‌కి దరఖాస్తు చేసుకుంటే డబ్బులు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డి మాట్లాడుతూ చాలా గ్రామాల్లో సిఎం జగన్ ఆరోగ్య సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. 24 గంటల వైద్యశాలలు అందుబాటులో ఉంటున్నాయన్నారు. చిన్నచిన్న రోగాలకి టౌన్‌కి పరుగెత్తాల్సిన అవసరం లేదని అన్నారు. అనంతరం ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పుట్లూరు ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డి, ఎంపిటిసి భూమిరెడ్డి నాగార్జునరెడ్డి చేతుల మీదుగా చెక్కులను బాధితులకు అందజేశారు.

జగనన్న లేఅవుట్ పరిశీలన

ఆత్మకూరు : మండలంలోని వేపచెర్ల తండాలోని జగనన్న లేఅవుట్‌ను సర్పంచి రమావత్ కాంతమ్మ, ఉప సర్పంచి రామలక్ష్మి, శ్రీకృష్ణ నాయక్, ఎం.కొండన్న ఎంపీడీవో, శ్రీనివాసులు, గృహనిర్మాణ శాఖ ఏఈ సత్యబాబు శనివారం పరిశీలించారు. త్వరితగతిన గృహ నిర్మాణాలను చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ పుష్పా, వర్క్ఇన్‌స్పెక్టర్ వెంకటేశులు, ఆర్డబ్ల్యూఎస్ మహమ్మద్ రఫీ, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వర కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన

నార్పల : ఎస్ఐ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నార్పల మండలం కేశేపల్లి, బి.పప్పూరు గ్రామ పాఠశాలల్లోని విద్యార్థులకు బాల్య వివాహాలు, సైబర్‌క్రైంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాల లోపు మగ పిల్లలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. చదువుకునే పిల్లలకు తల్లిదండ్రులు బలవంతంగా పెళ్లి చేయాలని చూస్తే 1930, 100 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. ఇటీవల సైబర్ నేరాలు అధికమయ్యాయన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ ఆధార్ నెంబరు, బ్యాంక్ అకౌంట్ నెంబరు అడిగితే చెప్పొద్దన్నారు. అలా చెబితే ఖాతాల్లో ఉన్న డబ్బు మొత్తం మాయం చేస్తారన్నారు. దీనిపై విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎలాంటి సమాచారం అయినా సమీపంలోని బ్యాంకులకు వెళ్లి అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎస్ఐ ఈశ్వరయ్య, కానిస్టేబుళ్లు చలపతి, నందగోపాల్, దివాకర్ పాల్గొన్నారు.

జ్యువెల్లర్స్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

రాయదుర్గం : పట్టణంలోని కాళమ్మ దేవస్థానం కమ్యూనిటీ హాల్‌లో స్వర్ణకారుల జ్యువెలర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్ఎండి.గని, సెక్రెటరీగా హరున్‌బాషా, వైస్ ప్రెసిడెంట్‌గా వెంకటేష్ ఆచారి, గౌరవాధ్యక్షులుగా ఓంకార్ చారి, ఇస్మాయిల్, సభ్యులు మురళి, బాబూలాల్, మురళి, సైఫుల్లా, శివ, ముస్తఫా, ఆనంద్, మున్నా, కృష్ణ, జావిద్‌ను ఎన్నుకున్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

పుట్లూరు : సిపిఎం, అనంతపురం అమరావతి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ముత్యాలన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుండెకు సంబంధిత వ్యాధులు, పక్షవాతం, నడుము నొప్పులు, కీళ్ల నొప్పులు, మదుమేహం తదితర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. అవసరమైన వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్లు కూడా చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరానికి వచ్చే రోగులకు, వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశామని వెల్లడించారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

పుట్లూరు : మండల పరిధిలోని సూరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్యామిలీ డాక్టర్స్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో గర్భిణులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 65 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, హెల్త్‌అసిస్టెంట్ మహబూబ్ బాషా, ఎఎన్ఎం ఈశ్వరి, డిఇఒ మున్వర్, ఆశావర్కర్లు రమాదేవి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లీజుకు ఆర్టీసీ స్థలం

రాయదుర్గం : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్టీసీకి చెందిన ఖాళీ స్థలం లీజుకు ఇవ్వబడుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ కె.సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండు అవుట్ గేట్‌కు, కోర్టు ప్రహరీకి మధ్య 2662 గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలాన్ని 15 సంవత్సరాల పాటు వాణిజ్య అవసరాల కోసం ఓ ఎస్- 15 పద్ధతిన లీజుకు ఇస్తామని తెలిపారు. ఈ స్థలం లీజుకు ఇచ్చే విషయమై ఈనెల 31వ తేదీ సాయంత్రం 4 గంటలకు బస్టాండ్ ఆవరణంలో ఫ్రీ బిడ్డింగ్ మీటింగ్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆసక్తి గలవారు ఈ సమావేశంలో పాల్గొని వివరాలను తెలుసుకోవచ్చని తెలియజేశారు.

జెసి సోదరులపై ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఫైర్

పాదయాత్రలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

జేసీ సోదరులపై తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్దవడుగూరు మండలంలోని లక్ష్మంపల్లి, ముప్పాలగుత్తి, బుర్నాకుంట, బందార్లపల్లిలో శనివారం ప్రజాసంక్షేమ పాదయాత్ర చేపట్టారు. పెద్దారెడ్డి. చేపడుతున్నది పాదయాత్ర కాదు పశ్చాత్తాపయాత్ర అంటూ జెసి సోదరులు ముద్రించిన కరపత్రాలు పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేశాయి. దీనిపై ఎమ్మెల్యే పెద్దారెడ్డి స్పందించారు. జేసీ సోదరులు మా అన్నను చంపించారు. వారిపై నేను కక్ష తీర్చుకోవాలంటే గంట సమయం పట్టదన్నారు. నేను చేస్తున్నది పాదయాత్ర కాదు అంటూ కరపత్రాలు ముద్రించి ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. ఇలాంటి కారుకూతలు మళ్లీ చేస్తే తగిన బుద్ధిచెబుతానని జేసీ సోదరులను హెచ్చరించారు. అనంతరం ఆయన మూడు గ్రామాల్లో పాదయాత్ర కొనసాగించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గూడూరు సూర్యనారాయణరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, శరభారెడ్డి, చిదంబరిరెడ్డి, శేషానందరెడ్డి, వెంకటస్వామి గౌడు, పాశం రంగస్వామి, రామచంద్రారెడ్డి, ప్రకాషరెడ్డి, క్రిష్టారెడ్డి, దస్తగిరి, హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : సిఫార్సులు లేకుండా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అర్హులకు అందజేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శనివారం శింగనమల మండలం గురుగుంట్ల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి వాటి పరిష్కారానికే సంక్షేమ పథకాలు తెచ్చారన్నారు. ఎవరి సిఫార్సులు అవసరం లేకుండా నేరుగా పథకాల నగదు లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్‌రెడ్డి, వైసిపి యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, జడ్పిటిసి కంచిరెడ్డి సుధారెడ్డి, ఎంపీడీవో నిర్మలకుమారి, ఈవోఆర్డీ శివనారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పట్నం నగేష్, మల్లికార్జునరెడ్డి, బద్దు నాయక్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

పెన్నహోబిలంలో రథసప్తమి వేడుకలు

ప్రజాశక్తి-ఉరవకొండ

పెన్నహోబిలంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. స్వామి వారు ఉభయ దేవేరులతో కలిసి నాలుగు వాహన సేవల్లో మాడా వీధుల్లో విహరించారు. గో, హనుమ, గరుడ వాహనాలపై విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. రథసప్తమి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారికి కల్యాణోత్సవాన్ని కమణీయంగా నిర్వహించారు. ఆలయ ఈవో విజయ్‌కుమార్ పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అశోక్ కుమార్, అర్చకులు ద్వారకానాథ్, బాలాజీ స్వామి, గుండు స్వామి, సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు. బూదగవి, ఆమిద్యాల గ్రామాల్లో వెలసిన సూర్యనారాయణ స్వామి దేవాలయాల్లో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు జిల్లా వాసులే కాకుండా కర్నాటక నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయాలు కిక్కిరిసాయి. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి, జెడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాయదుర్గం : రథసప్తమి సందర్భంగా పట్టణంలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవాలయం నుండి వినాయక సర్కిల్ వరకు, భూదేవి శ్రీదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారిని సూర్యప్రభ వాహనంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, విప్ కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ కాపు భారతి, ఆలయ కమిటీ ఛైర్మన్ గౌని పాలాక్షిరెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి కల్యాణోత్సవం

గుత్తి : మండలంలోని బసినేపల్లి గ్రామ సమీపంలో ఉన్న కొండపై వెలసిన శ్రీ గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి వార్షిక కల్యాణోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆలయ ధర్మకర్త సుధీంద్రనాథ్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా స్వామివారి ఆలయంలో వేద పండితుల మధ్య ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి శ్రీదేవి, భూదేవి సమేత గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

రాయదుర్గం : స్థానిక భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సామాజిక వర్గం ఆధ్వర్యంలో భావన రుషి-బద్రావతి కల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వినాయక కూడలి మీదుగా ఓబులాచారి రోడ్డు నుంచి దేవాలయం వరకు వెండి రథంపై భవనా రుషి బద్రావతి విగ్రహాలను ఊరేగించారు. భావనా ఋషి భద్రావతి అమ్మవారి కళ్యాణం జరిగింది. అన్న సంతర్పణ నిర్వహించారు .ముఖ్య అతిథులుగా, విప్ కాపు రామచంద్రా రెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పొరాలు శిల్ప పాల్గొన్నారు. పద్మశాలి బహుత్తమ సంక్షేమ సంఘం అధ్యక్షులు అరవ శివప్ప, గౌరవాధ్యక్షులు సోమ మల్లేశప్ప, ధర్మకర్త ముకుంద, ప్రధాన కార్యదర్శి నాగప్ప, ఉపాధ్యక్షులు పండు, సిద్ధప్ప, వెంకటేశులు, హనుమంతు, కోశాధికారి రామచంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో అనంత టిడిపి నేతలు

అనంతపురం : నారా లోకేష్ యువగళం రెండో రోజు పాదయాత్రలో అనంతపురం, సత్యసాయి జిల్లా టిడిపి నాయకులు శనివారం పాల్గొన్నారు. టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయు వెంకటనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీ నర్సింహులు, నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న, సత్యసాయి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు వెంకటప్ప, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి జరిపిటి పరుశురాం, తెలుగు యువత అధికార ప్రతినిధి వెంకటేష్ తదితరులు నారా లోకేష్‌కి సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థినులకు సన్మానం

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజస్థాన్‌లో ఈనెల 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ప్రదర్శనలో పెద్దవడుగూరు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచి అవార్డులు దక్కించుకున్నారు. శనివారం పాఠశాల యాజమాన్యం విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జి స్పెషలాఫీసర్ లక్ష్మీదేవమ్మ, పూర్వపు స్పెషల్ ఆఫీసర్ లీమారోజ్, కాంప్లెక్స్ ఇన్‌ఛార్జి సుధాకర్‌బాబు, గైడ్ కెప్టెన్ శైలజ, పీఈటీ సరిత మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచి దేశభక్తి భావాలను తీర్చిదిద్దడంలో స్కౌట్ అండ్ గైడ్స్ విధానాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులను సన్మానించి అభినందించారు.

సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం నగర అభివృద్ధి వైసిపితోనే సాధ్యమవుతోందని నగర మేయర్ మొహమ్మద్ వసీం పేర్కొన్నారు. అనంతపురం నగరానికి రూ.25 కోట్లు కేటాయించడాన్ని హర్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి చిత్రపటాలకు నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం పాలాభిషేకం చేశారు. మేయర్ వసీం డిప్యూటీ మేయర్లు విజయభాస్కర్ రెడ్డి, సాహిత్యలతో కలిసి పాలభిషేకం నిర్వహించారు.రూ.25 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, నిధుల సాధనకు కృషి చేసిన ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి లకు నగర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

REGD No.D.L.33004/99

सत्यमेव जयते

సిజి-డిఎల్-ఇ-11012023-241898
ఎక్స్‌ట్రార్డినరీ
భాగం-2, సెక్షన్-3 సబ్ సెక్షన్ (2)
అదికారికంగా ప్రచురించబడినది
భారత ప్రభుత్వము
రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ
నోటిఫికేషన్

న్యూఢిల్లీ **10 జనవరి 2023**

S.O.190(E): జాతీయ రహదారుల చట్టం 1956 సెక్షన్ 3ఎ(1) ప్రకారం సంక్రమించిన అధికారాలతో ప్రజా ప్రయోజనాల కోసం అనగా జాతీయ రహదారుల విస్తరణ, జాతీయ రహదారి 205 (తిరుపతి-ఆంధ్రప్రదేశ్/తమిళనాడు సరిహద్దు సెక్షన్)ని 274/800 కి.మీ నుండి 304/170 వరకూ నాలుగులైన్ల రహదారిగా విస్తరించుట కొరకు ఈ దిగువ షెడ్యూలులో పేర్కొనబడిన భూమిని సేకరించాలని భావిస్తోంది.
ఈ భూమిపై ఆసక్తి కలిగిన ఏ వ్యక్తి అయినా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్3సి (1) ప్రకారం పైన పేర్కొన్న ప్రజా ప్రయోజనాల కోసం ఈ భూమిని వినియోగించటంపై అభ్యంతరం కలిగి వుంటే అటువంటి అభ్యంతరాలను ఈ నోటిఫికేషన్ అధికారిక గెజిట్‌లో ప్రచురితమైన నాటి నుండి 21 రోజులలోగా తెలియచేయవచ్చును. ఇటువంటి అభ్యంతరాలను సంబంధిత అధీకృత అధికారి (రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, సిఎఎల్ఎ, తిరుపతి, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్)కి లిఖితపూర్వకంగా తెలియచేస్తే ఆ అధీకృత అధికారి అభ్యంతరం వ్యక్తం చేసిన వ్యక్తికి తన వాదనను వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా తెలియచేయాల్సి వుంటుంది. ఆ అభ్యంతరాలను విన్న తరువాత సంబంధిత అధీకృత అధికారి వాటిపై విచారణ జరిపి సహేతుకమని భావిస్తే వాటిని అనుమతిస్తూ/నిరాకరిస్తూ ఆదేశాలు జారీ చేస్తారు.
పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 3సి (2) ప్రకారం సంబంధిత అధీకృత అధికారి ఆదేశాలే ఈ విషయంలో అంతిమం.
షెడ్యూలు భూమియొక్క ప్లాన్, ఈ నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఇతర వివరాలు సంబంధిత అధీకృత అధికారి కార్యాలయంలో ప్రత్యక్ష పరిశీలనకు అందుబాటులో వున్నాయి.

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో జాతీయ రహదారి నెం.205 274/800 కి.మీ నుండి 304/170 (తిరుపతి-ఆంధ్రప్రదేశ్/తమిళనాడు సరిహద్దు సెక్షన్) వరకూ విస్తరణ కోసం సేకరించాలని తలపెట్టిన భూమి అందులో వుండే నిర్మాణాలతో కలిపి సంక్షిప్త వివరణ

రాష్ట్రం: ఆంధ్రప్రదేశ్ జిల్లా: తిరుపతి

సర్వే/ప్లాట్ నెం. విస్తీర్ణం(స్థానిక కొలతలలో	భూమి రకం విస్తీర్ణం (హెక్టార్లలో)	భూమి స్వభావం
తాలూకా: తిరుపతి రూరల్/గ్రామం: తిరుచానూర్		
251/10ఎ	ప్రైవేటు	మాగాణి
526.0000000 చ.మీటర్లు	0.0526000	
మొత్తం.	526.0000	0.0526

(F.No.NHAI/BOT/11012/69/2005/3A)
రాజేష్ గుప్తా, డైరెక్టర్